
నాణ్యత మా తయారీ; ఖ్యాతి తెచ్చినది భారత ప్రజలు.

ప్రభుత్వంచే గుర్తించబడిన
ఏకైక బనియన్‌ల సంస్థ

ఛాంపియన్!



CHAMPION
(Regd)


లక్షలాది ప్రజలు మెచ్చే సరసమైన ధరలు గల మా రకాలు కొన్ని

IS 4964 ISI

* ఎమరాల్డ్ ఫైన్
* డైమండ్ ఇంటర్‌లాక్
* జింబో ఫైన్
* వైట్ ఫెరల్ ఫైన్
* ఎలాస్టిక్ బ్రీఫ్స్
* లెగ్ డ్రాయర్స్

ఉత్పత్తిదారులు : ఛాంపియన్ నిట్టింగ్ కంపెనీ
తిరుపూర్ - 638602 (తమిళనాడు)
ఆంధ్ర ప్రదేశ్‌కు ఏజంట్లు : ప్రభాకర టెక్స్ టైల్స్
వస్త్రలత 133, విజయవాడ-520001.
నటకల వేణుగోపాల్, చిత్తూరు (చిత్తూరు జిల్లాకు మాత్రమే)

ARUNA




చండ వాడులుగా చేరగోరేవారికి ఇప్పుడో అద్భుత అవకాశం!
వివరాలకై వ్రాయండి!!
కమెండో
యువతరం తెలుగు వారపత్రిక
లాల్‌బహదూర్ స్టేడియం, హైదరాబాద్-1
ఎడిటర్: వినుకొండ నాగరాజు

"క్రొంప ము ని గి పో యిం ద్రోయ్!"

తలుపులు ఢభేలున తెరుచుకుంట్లూ లోప లికి వూడి పడ్డాడు రాధగాడు.

హుషారుగా జరుగుతున్న ఆటకి ఆటంకం

అందరూ ఒక్కసారిగా దహినే దేఖ్‌లూ, బాయే దేఖ్‌లా చేసి, వాడివైపు చూశాం. ఒగురుస్తూ మంచంమీద కూలబడ్డాడువాడు. ఏంవైనా చెప్తాడేమోనని వాడ్నే చూస్తున్నాం. వాడుమాత్రం తెగ ఒగిర్చేస్తున్నాడు.అందరం కూడా మొత్తానికేదో ప్రమాదం జరిగిందని శంకించాం.

వాడికేసే చూస్తూ, యథాలాపంగా చేసి నట్లు చేతిలో ముక్కలు దించేశాను నేను. మిగతా ముగ్గురూ కూడా నన్ను 'ఫాలో' అయ్యారు, నా ఆట పోయేలాగుంది. రాధా గాడి రాక నిజంగా నాకు లోలోపల ఆనందం గానే వుంది.

నెమ్మదిగా లేచి, వాడి ప్రక్కన మంచం మీద కూర్చుంటూ, వాడి భుజంమీద చెయ్యేసి, 'ఏంటిబ్రా?' అన్నాను.

వాడు నెమ్మదిగా సర్దుక్కూర్చున్నాడు.

అందరూ ముందుకు వంగి, విశ్వరూప సందర్శనమైనట్టు, కన్నార్పకుండా, చెవులు రిక్కించి, వాడ్నే చూస్తున్నారు. వాడు గొంతు స వ రి ం చు కు న్నా డు. అనుకుని చేసినట్టు, అంతా ఒఖ్ఖసారే ఓ అరడుగు ముందుకు జరిగారు.

"మంచినీళ్ళు..." అన్నాడు వాడు.

"ఛీ..." అన్నారు మళ్లీ అంతా ఒక్క సారే. విసుక్కుంటూ లేచి. గబగబా కూజా తీసుకొచ్చి, వాడికి అందించాను. వాడు దాన్నెత్తి గడగడా త్రాగి, 'అమ్మయ్య' అని, ఓసారి త్రేన్చి, అందరివైపు ఓసారిచూశాడు.


"మురారిగాడి కథకి ఫస్టుప్రైజొచ్చిం దట..."

వత్తికాలి బాంబు ప్రేలింది.

పైకప్పు మా తలమీద కూలిపోయింది.

మా క్రింది భూమి అతి వేగంగా పాతాళంలోకి జారిపోతోంది.

"మద్రాసులో సాహితీ సంస్థేదో యీ పోటీ నిర్వహించిందిట. రెండొందలూపా యల క్యాష్ ప్రైజది. పైగా ఈ కథని ఆ 'కాంతి' పత్రిక వాళ్లు ప్రచురిస్తారట త్వరలో"



# జెలసీ

తులసి బాలకృష్ణ

నా మెదళ్లో ఎవరో అగి, అగి గునిక దిగ్గొడుతున్నారు.

అందరి పరిస్థితీ అలాగే వుంది.

"రామ్మూర్తిగారు చెప్పేదిదాకా, నిన్న పేపర్లో వచ్చిందిటే న్యూసు. ఆ విజయో త్సాహంతో నిన్న రాత్రికి రాత్రి యింకో కథ కూడా రాసిపెట్టేసేను." — బాధగా చెప్తున్నాడు రాధాగాడు.

అందరూ 'మన కర్తవ్య మేమిటిప్పుడు' అన్నట్టుగా నావైపు చూస్తున్నారు. నెమ్మ దిగా రెండు గోడవారుగా నిలబెట్టి, దానికి జారిగిలపడి, కళ్లు మూసుకుని, కణతల మీదకి చెయ్యి పోనిచ్చాను. పెదాలకు ఏదో తగుల్తోంటే నెమ్మదిగా కళ్లు విప్పాను. సిగ రెట్టు! ఎవరో ఆపద్బాంధవుడు నా పెదాల మధ్య సిగరెట్టుంచి, అగ్గిపుల్ల వెలిగించారు. ఆ అమృత హస్తం ఎవరిదా అని చెయ్యిపొడ వునా చూసుకుంటూ, ముఖంలోకి చూశాను. ఓ క్షణం చిరునవ్వు చిందించాడు మాసింగు. కళ్లతో కృతజ్ఞత చెప్పి, మళ్లీ ఆలోచనలో పడ్డాను. మిగిలిన ముగ్గురూ మౌనంలో పడ్డారు.

"ఇంతలోనే వీడింత కొంపలుముంచేస్తాడని కల్లోకూడా అనుకోలేదుగురూ!"—బాధగా అన్నాడు చక్రి.

"ప్రైజొచ్చినంతలో మనకి పెద్ద ప్రమాద మేమీలేదుగాని, "కాంతి" లోఅచ్చ యిందంటే మాత్రంవాడికి కళ్లు నెత్తికెక్కి-పోతాయి. వాడికేమిటి ఎవరికైనా అంతే. ఆ పత్రికలో కథపడ్డం అంత సులభంకాదు"— అనుభవం మీద మూర్తిగారు అన్నారు, తన తిరిగొచ్చిన కథల్ని తలుచుకుంటూ.

"మన కళ్లముందే తిరుగుతూ అసలీ వెధవ అంతప్రైజు కొట్టేసేంత మంచికథ ఎప్పుడు రాసేడని ? ! !" — ఆశ్చర్యంతో కూడిన బాధతో మాసింగు.

"ఏదో నాటకాలంటూ తిరుగుతున్నాడూ, వీడిబొంద ఏవినాటకాలాడితే వీడికి పేరు ప్రతిష్ఠలొచ్చేస్తాయిలే అనుకున్నాం. అంతకీ మన శాయశక్తులా వాటికి సహాయ నిరాకరణోద్యమం జరిపి, వాడు మన పరిధిని దాటిపోకుండా వీలయినంతగా జాగ్రత్తపడు తూండగానే, వీడిదుంపతెగ - యిలా మనికింత ఘోరం తలపెడతాడని కల్లోకూడా అనుకో లేదురోయ్ దేవుడోయ్" — విరుగారిపోతూ అన్నాడు చక్రిగాడు.

40సం॥ అనుభవం
వరి బీజము బుడ్డలు బీజకుట్లు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
వివరములకు
రే అండ్ కో రిజిస్టర్డు ఆసుపత్రి
గౌలిగూడ నయ బస్ డిపో ఎదుట,
బాలాజీలాడ్జింగ్ ప్రక్కన, హైద్రాబాద్-12
ఆఫీసఫోన్ 42870, ఇంటిఫోన్ 38544

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
– శస్త్రచికిత్స
అవసరములేదు!

మీకు సంతానం లేదా?



ఆపరేషన్, యితర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణులనేకులు మా సలహాలచే సంతానవంతులయి యిచ్చిన యోగ్యతా పత్రములు గలవు స్త్రీ పురుష సంధానదోష విచారణ ఉచితము.

ఉచిత వివరములకు
శ్రీ నాగార్జున మూలిక కుటీరం
రైల్వేస్టేషన్ వద్ద, రామాలయం వీధి,
తెనాలి - 2.

# జెలసీ

గొంతు సవరించుకున్నట్టుగా నేను దగ్గాను.

మాటలాగిపోయాయి.

చక్రి మళ్ళీ ఏదో అనబోయాడుగానీ, సింగు వాడి నోరు నొక్కేసాడు. "నోర్మూయ్యరా! గురూ ఏదో చెప్తున్నాడూ..." అంటూ.

నేను మంచందిగి; నాటకాల అలవాటు ప్రకారం గదిలో అటూ యిటూ మూవ్‌మెంట్సు తీసుకుంటూ, మాట్లాడ్డానికుపక్రమించాను.

చాపమీద కూర్చున్న మిత్రబృందానికి ఏ ఏంగిల్‌లో కూర్చుంటే నన్ను యీజీగా ఫాలో అవచ్చో అర్థంగాక, మెడల్ని తిరగలి రాళ్ళల్లా తిప్పుతూ కష్టపడి పోతున్నారు.

"ఇన్నాళ్ళూ మనతోనే వుద్యోగంచేస్తూ, మనలోనే ఆడ్తూ, మనతోనే నాటకాలు వేస్తున్న మురారిగాడు యీనాడు మనని మించి ఎదిగిపోయాడని కదూ మనం ప్రస్తుతం బాధపడుతున్నదీ..." తల పంకిస్తూ, పచార్లుచేస్తూ, సాలోచనగా అన్నాను.

ఏదో 'సొల్యూషన్' చెప్తాడనుకున్న శ్రోతలకి ఆశాభంగం కలిగింది. వాళ్ళ ఏకాగ్రత కొంచెం సడలింది. కాని వాళ్ళకి నామీద గురి, భయం, గౌరవం వుండటంతో వాళ్ళ మనోభావాలు బహిర్గతం కాకుండా జాగ్రత్తపడ్డారు.

"ఆమధ్యనేదో నాటిక గికాడు — ఆడాం. ఏదో అసోసియేషన్ అన్నాడు— చేరాం. కాంపిటీషన్స్ అన్నాడు— పాల్గొన్నాం; ఈ నాటకాల్లో వాడు ఎంతగా తంటాలుపడ్డా యీపేటదాటి, మహా అయితే యీవూరు దాటి వాడిపేరు బయటికి పోలేదిన్నాళ్ళూ. కానీ యీనాడు వాడు కథలు మొదలెట్టాడంటే అసలు నాటకం మొదలయిందన్న మాట. ఇది పూర్తికాక ముందే తెర వేసెయ్యాలి" అన్నాను గంభీరంగా.

అంతా ఒక్కసారిగా మాట్లాడ్డం మొదలెట్టారు.

"కానీ యెలాగ్గురూ...?"

"ఎనౌన్స్ చేసిన ప్రైజు వాళ్ళు యివ్వకా మానరు, అంగీకరించిన ప్రకారం ఆ పత్రిక వాళ్ళు ఆ కథని అచ్చెయ్యకా మానరు"

"దాంతో వీడు వెర్రెక్కిపోయి, రోజుకి నాలుక్కథల్రాసి, అన్ని పత్రికలకి విరజిమ్మేస్తాడు"

"అనతి కాలంలోనే వీడి పేరు ప్రతిష్ఠలు ధరల్లా ఆకాశంలో చుక్కల పక్క యిళ్ళల్లో కాపురం పెట్టేస్తాయి"

అందరిలో అక్కసు, చెప్పలేని ఆవేదన.

తిరిగ్గా సిగరెట్టు వెలిగించి, తాపీగా పొగ వదుల్తూ నేను పచార్లుచేస్తూ అంతా వింటూనే వున్నాను.

మళ్ళీ గొంతు సవరించుకుంటూ, చిన్నగా దగ్గాను.

నిశ్శబ్దం.

"అందుకే ఆ ఫీల్డులో వాడు ఎదిగి పోకుండా మనం జాగ్రత్తపడాలి. మళ్ళీ నాటకాల్లోకి లాగుదాం" అన్నాను.

"కానీ గురూ! నాటకాల్లో అయినా వాడిదే పైచెయ్యికదా మన గ్రూపులో. అదేం చిత్రమో! ఎంత చిన్నవేషం వేసినా జనమంతా వాణ్నే పొగుడ్తారు. ఇక డైరెక్షన్ సరేసరి. వాడికి తప్పితే మనలో యింకో వెధవకి వచ్చిచావదామె" – తన ధర్మసందేహాన్ని కంగారు మిళితంచేసి వెలిబుచ్చాడు చక్రి.

ఓరకంట వాడికేసి చూసి, అలవోకగా నవ్వాను.

తనూ అనుమానంగా, ప్రశ్నార్థకంగా నావైపు చూస్తున్న సింగు ఆ నవ్వులోని భావాన్ని గ్రహించిన వాడిలా, 'యీజీగా' ఫీలయిపోయి, చక్రివైపు 'నీకేంతెలుసు—మన గురువు తెలివితేటలు, అన్నట్టుగా ఓ వెటకారపు చిరుమందహాసం విసిరాడు.

"ఇప్పుడు మన తక్షణ కర్తవ్యం వాణ్ని కథలు రాయకుండా అడ్డడమే. దానికి అంతకంటే ఎక్కువ పేరు ప్రతిష్ఠలొచ్చే ఆశ వాడికి చూపిస్తేగాని వాడు మనదారికి రాడు. నాటకాల్లో వాడికి సరైన తోడ్పాటు మన నుంచి లేక వాడు యీ కథల మీదకి మళ్ళాడు. కానీ—మళ్ళీ నాటకాలంటే అమాంతం వచ్చేస్తాడు. 'నాటకం ఓటే బ్రహ్మాండమైంది రాయిగురూ, నీ యిష్టంవొచ్చినంత టైం తీసుకుని ఆడదాం' వాణ్ని ఏమాత్రం తొందర పెట్టొద్దు. దాని సాయం ఎప్పటికప్పుడు వాడు రాసిన డైలాగులు చదివి, వాణ్ని వీలయినంతవరకు నిరుత్సాహపరిచి, 'నువ్వుకూడా పెద్ద రచయితల స్థాయికి రాయగలవు గురూ —టైంతీసుకు రాయి' అని ఓ పట్టాన వాడు ఆ నాటక రచన పూర్తిచెయ్యకుండా,

కథల మీదకి మళ్ళకుండా మన శాయశక్తులా తంటాలు పడదాం ఈ విధంగా వాడు కథలూ, గ్రటూ, రాయకుండా చాలానాళ్ళు తప్పించొచ్చు చచ్చీచెడీ వాడు నాటకం పూర్తి చేసి, 'యింకింతకంటే బాగా నేను రాయలే న్నాయహోయ్' అన్నవాడు మనం రిహార్సల్సు మొదలెడదాం, ఈసారివాడ్ని డైరక్షన్, ఏక్షన్ జోలికి రాకుండా ప్రొడక్షన్ సైడు చూసుకో మందాం ఎందుకంటే వాడికి రిహార్సల్సు సరిగ్గా జరక్కపోతే అనుమానం రావొచ్చు ఈసారికి దర్శకత్వ బాధ్యత మనలో ఎవరో ఒ హ ఋ తీ సు కు ం దా ం. రిహార్సల్సుపూర్తయి, పెర్ఫెక్షన్ వస్తేగానీ హాలుబుక్ చెయ్యొద్దని చెబుదాం వాడిరచనకి ఒక సార్ధకతనితీసుకురావడమే మనధ్యేయమని కోతలు కోసేద్దాం పొగడ్తలతో వాడ్నిఅందలం ఎక్కించేద్దాం మొత్తానికి నేనుచెప్పేదేవిటంటే వాడిహ కథలూ, కాకరకాయలూరాసి, పేరు ప్రతిష్టలు తెచ్చుకుని మనగుండెల్లో మంటలు రగల్చకముందేవాడ్ని మళ్ళీ నాటకాల మీదకి మరల్చి అవైనా 'యిదిగో, అదిగో' అంటూ నాన్చి, మనశాయ శక్తులా వాడ్నినిరుత్సాహ పరచి, వాడు మళ్ళీ మామూలు'మురారి' గానే వుండేలా చేద్దాం" అని వుపన్యాసం ముగించి, కూర్చున్నాను

అందరి కళ్ళూ ఆనందంతో మెరిసాయి.

'ఓ కే, , 'రైరో', 'అలాగే', 'డన్' అంటూ వుషారుగా పలికారంతా

ప్లాను ప్రకారం మురారిని 'హిల్ టాప్' రెస్టారెంటులో హాజరుపరచి, అంతా నాకోసం ఎదురు చూస్తున్నారు

అందరికీ ఒక్కసారే చెయ్యూపి 'విష్' చేసి, నాకోసం ఎదురు చూస్తున్న కుర్చీని సంతోషపరిచాను

"కథ రాసావుట గదూ " అన్నాను హీనస్వరంతో- 'ఇంత నీచమైన పని చేసావా' అన్నట్లుగా వుందది

మురారి దెబ్బతిన్నాడు పాపం-అభినందిస్తా ననుకున్నాడు

"అవును గురూ! ఫస్టుప్రైజొచ్చింది దానికి. 'కాంతి' లో త్వరతో పడుతుంది ప్రైజొచ్చిందానికంటే పత్రికలో పడు తున్నందుకు ఆనందంగా వుంది గురూ! పేరు నలుగురికీ తెలుస్తుంది కదా" విధిలేక తనంతట తనే ఆనందంగా చెప్పకుపోయాడు మురారి.

"ఊఁ ... బానేవుంది! కానీ గురూ, నాటకాల్లాంటి 'జీవకళ' మరేదీ లేదనేవాడివి- మరిచిపోయావా ?" అన్నాను సూటిగా.

"మరచిపోవడవేఁవిటీ, బలేవాడివే! ఎప్పటికయినా నేను అదే మాటంటాను పోతే నాటకాలకి శ్రమయెక్కువ-ఫలితం తక్కువ పైగా యిది పదిమంది సహకారంమీద ఆధారపడ్డ విషయం కానీ కథ అలాక్కాదు. ఒక్కళ్లం ఏమూల కూర్చున్నా జరిగిపోతుంది. ఖర్చు లేదు డబ్బు, పేరు వస్తుంది అదృష్టం బాగులేక అచ్చవకపోయినా జరిగే నష్టవేఁవీ లేదు"

"అది సరే గురూ! నిజం చెప్పాలంటే నువ్వడిగినప్పుడల్లా నీకు ప్రోత్సాహ సహకారాలు మేమివ్వలేదు. కానైతే నీలోవున్న టాలెంట్ మా ఎవ్వర్లోనూ లేదన్న విషయం ఏనాడో ఒప్పుకున్నాం. ఇప్పుడూ ఒప్పుకుంటు న్నాం. నువ్వు నాటకాలు విరమించుకుని, కథలూ, కాకరకాయలూ మొదలెట్టడం మాలో ఎవ్వరికీ సుతరామూ యిష్టంలేదు ప్రదర్శన యిస్తూండగా ప్రత్యక్షంగా నీకు లభించే 'అప్లాజ్' నాటకాల్లో అంత యింకే కళలో వుంది చెప్పు. ఇదిగోగురూ! నీకు మన ఫ్రెడ్సందరి తరపునా ప్రామిస్ చేసి చెప్తు న్నాను. నువ్వు – ఏవిటి వింటున్నావా ? బాగా విను, ఆలోచించు – నువ్వొక మాంచి బ్రహ్మాండమైన రెండున్నర, మూడుగంటల 'ఫుల్లెంగ్తు ప్లే' ఒకటి రాయి ఆ నాటకాన్ని మేమంతా యింకో పసనేదీ పెట్టుకోకుండా అహోరాత్రాలు శ్రమించి ఒక కళాఖండంగా సృష్టిస్తాం అడుగంటిపోతున్న నాటకరంగా నికి ఆణిముత్యంలాంటి రచన్ని అందించిన ఖ్యాతి నీకు దక్కుతుంది. ఆలోచించుకో. కానైతే ఈ నాటక రచనా కాలంలో నువ్వింక మరి కథలూ కాకరకాయలూ అంటానిక్కూడ రదు మేవందరం నిద్రాహారాలు మానేసి, జీవిత సమస్యగా భావించి, నువ్వు రాయబోయే నాటకాన్ని 'నభూతో న భవిష్యతి' అనిపించు కోగలిగే అపూర్వ కళాఖండంగా నిరూపించ దలుచుకున్నాం. దీనికి అర్జెన్సీ ఏఁవీలేదు. టేక్ యువర్ ఓన్ టైమ్"


చెప్పటం పూర్తిచేసి, ఎండిపోయిన గొంతు కని తడపడానికి మంచినీళ్లందుకుంటూ, మురారి కళ్లల్లోకి చూశాను.

అతని కళ్లల్లో నీళ్లున్నాయి.

అతని అధరాలమీద దరహాసం చిందులాడు తోంది.

"నిజంగా...నిజంగా మీరంతా నా పురోభి వృద్ధికి యింతలా [illegible]స్తున్నారా? ఒక అపూర్వ కళా సృష్టి నా చేతులమీదుగా జరగడానికి ఎలాంటి కష్టాలనైనా ఎదుర్కోన డానికి మీరంతా సిద్ధంగా వున్నారా? నిజంగా ఎంత అదృష్టవంతుణ్ని గురూ" అన్నాడు నా చేతులు పట్టుకుంటూ

"ఛఛ! యిదేవిఁటి గురూ! నీలాంటి కళా స్రష్ట మా స్నేహితుడని చెప్పకోవడానికి మేము గర్వపడాలి" అన్నాను, లోపల మండి పోతున్నా పైకి ఆప్యాయతని ఒలకబోస్తూ.



# వారఫలం

మహేష్

**25-6-1976 శుక్రవారం మొదలు 1-7-1976 గురువారం వరకు**

**మేషం :—** వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ప్రయాణాలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

**వృషభం :—** ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. రావలసిన డబ్బు అందుతుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— బంధుమిత్రులను కల్సుకొంటారు. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

**మిథునం :—** మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి నూతన వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

**కర్కాటకం :—** వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో అధిక వ్యయం జరుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం ఆఖరులో ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

**సింహం :—** అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

**కన్య :—** వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి.

---

''సరే గురూ! ఈరోజే నాటక రచన మొదలెడతా! అనతికాలంలోనే......''

''ఆఁ... లేడికి లేచిందే పరుగట. తొందరేం లేదు. ఇన్నాళ్ళూ మనం వేసిన నాటకాలన్నీ ఒక ఎత్తు. ఇప్పుడు నీ సృష్టి ఒక ఎత్తు. ముందు చక్కటి 'ప్లాట్' కోసం ఆలోచించు. మాక్కూడా ఓదైనా తట్టితే చెప్తాం. నువ్వు వ్రాసే ఒక్కొక్క డైలాగు ఒక్కొక్క రసగుళికలా వుండాలి. ఎన్ని నెలలైనా ఆఖరికి ఎన్ని సంవత్సరాలైనా ఫరవా లేదు— తెల్సిందా?'' అన్నాను.

సంతోషంగా తలవూపి, మా అందరి దగ్గరా సెలవు తీసుకుని, హుషారుగా బయటకు నడిచాడు మురారి.

అతను పూర్తిగా కనుమరుగయ్యాక విజయ గర్వంతో మా యిడియట్స్ వైపు చూసాను.

వికటాట్టహాసం చేసారంతా.

* * *

పేకాట రోజూలాగే జోరుగా సాగుతోంది.

''పాపం! పిచ్చిముండావాడు. తిండికూడా సరిగా తినటంలేదుట. రాత్రిళ్ళు ఒంటిగంట, రెండింటిదాకా మెలుకువగా వుంటున్నాట్ట. నిజంగా పాపం పిచ్చోళ్ళా తయారయ్యాడు గురూ'' అన్నాడు చక్రి పడిపడి నవ్వుతూ.

''మరేవిటనుకున్నావ్? గురూగారు ప్లానే శారంటే తిరుగులేదు. వాడు యిప్పుడు కథల జోలికసలు పోవటంలేదు. కథాకండ సృష్టిలో పడిపోయాడు. ఇతివృత్తం బాగులేదని, పాత్రలు సరిగాలేవని, స్టార్టింగు బావులేదని అడుగడుగునా అడ్డుతూ వచ్చాం. రాసిందే

## జె ల సీ

మళ్ళీ మళ్ళీ మార్చి మార్చి రాస్తూ వాడు యీ రెండ్నెల్లలోనూ మొదటి రంగం మాత్రం పూర్తిచెయ్యగలిగాడు. ఇంక వాణ్ని ముందుకు సాగనివ్వాలి. లేకపోతే ప్లాన్ మొదటికే బెడిసికొట్టి, 'నాటక రచన నావల్ల కాదుగురూ' అని వాడు మళ్ళీ కథల మీద పడితే కొంపలు మునిగిపోతాయి'' అన్నాడు సింగు సిగరెట్టు పొగని ఆగి, ఆగి రింగులుగా వదుల్తూ.

అర్నెల్లు గడచాయి.

మేము ఎన్ని వంకలు పెట్టినా, ఎన్ని విమర్శలు చేసినా, ఓపిగ్గా వింటూ, నిరుత్సాహపడక నాటక రచన పూర్తిచేశాడు మురారి. నిజానికి ఆ నాటకం యితివృత్తంగానీ. అందులోని పాత్రల్నిగానీ మేవసలు సరిగ్గా అర్థం చేసుకోలేదు. వాణ్ని నిరుత్సాహపరచడమే మా పనిగా పెట్టుకొని, విమర్శించుకుంటూ వస్తున్నాం. ముందు స్త్రీపాత్ర లేకుండా నాటకం రాయమన్నాం. కొన్నిరోజులయ్యాక స్త్రీపాత్రలేందే నాటకం రక్తి కట్టదన్నాం. ఇంకొన్ని రోజులు పోయాక 'నాటకం కమ్మర్షియల్‌గా కూడా ఆడ్డానికి పనికొస్తుందీ, రెండు ఆడపాత్రలు పెట్టు' అన్నాం. ఇలా వాడి దుంప తెంపేశాం. కానీ వాడు మొండిపిండం! నిరుత్సాహపడ్డాయె. రోజుకి అయిదారు గంటలైనా కనీసం వాడు స్క్రిప్ట్సుమీద వర్కుచేస్తున్నాడని వాళ్ళ తమ్ముడు చెప్పాడు: గెడ్డం గెడ్డం పెంచి నిజంగా మంచి రచయిత 'షేప్' లోకి వచ్చేశాడు. ఇంక రచన్ని విమర్శించడానికి కుదిరేలా లేదు. ఎలాగోలా ప్రదర్శన పేరుతో మరో అరునెల్లు నాన్చి, చేతులెత్తేస్తే, మళ్ళీ రచన జోలికిరాడు.

''నా శాయశక్తులా అకుంఠిత దీక్షతో యీ రచనని సాగించాను గురూ! మీలాంటి సహృదయులు వెలిబుచ్చిన ప్రతి విమర్శనా యుతమైన సూచననీ అతిజాగర్తగా పరిశీలించి, అవసరమైన మార్పులూ, చేర్పులూ చేశాను. రచన పూర్తిఅయ్యాక కనీసం పాతిక సార్లయినా మొత్తం నాటకం చదివిచూసాను. పరిషత్తు నాటకంగానూ, ప్రొఫెషనల్ నాటకంగానూ కూడా యిది పనికొస్తుందని నేను భావిస్తున్నాను. నామట్టుకు నాకు ఎటువంటి మార్పులూ యిక అవసరంలేదని పిస్తోంది. మీరు చెప్పినట్టు మీలో ఎవరైనా యీ నాటక దర్శకత్వ బాధ్యత వహించి, జయప్రదంగా నిర్వహించండి. నేను కార్య నిర్వాహకుడిగా మీ ప్రదర్శనకి తోడ్పడి, ప్రేక్షకుడిగా నా స్వకల్పిత రచనా స్వరూపాన్ని కళ్ళారాచూసి ఆనందిస్తాను'' అన్నాడు ఎంతో ఆనందంతో, ఆ నాటకం వ్రాతప్రతి నా చేతుల్లో పెడ్తూ.

''నువ్వెంత కష్టపడి వ్రాసినప్పుడు మేం మాత్రం ప్రదర్శన విషయంలో శ్రద్ధ తీసుకోమాగురూ! 'ఫుల్ సెటిస్ఫేక్షన్' వచ్చాకే ప్రదర్శిద్దాం. ఓకే!'' అన్నాను.

మరో రెండ్నెల్లు గడిచాయి.

మళ్ళీ రోజూలాగే పేకాట జోరుగాసాగుతోంది.

''వెర్రిముండావాడు! రిహార్సల్సు బ్రహ్మాండంగా చేసేస్తున్నా మనుకుంటు

స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు దైవ కార్యాలు నెరవేరతాయి

**తుల** — మీ కార్యక్రమాల్లో వ్యతిరేకత ఏర్పడుతుంది వృత్తిలో చికాకులు ఏర్పడతాయి వారం మధ్యలో అనుకూలమైన వార్తలను వింటారు. మిత్రులకు సహాయం చేస్తారు అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు నూతన విషయాలను తెల్సుకొంటారు

**వృశ్చికం** — మీ ఆలోచనలు ఫలిస్తాయి పోటీవారిలో గౌరవం బాగుంటుంది వారంమధ్యలో శ్రమకలుగుతుంది సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు బాగుంటాయి ప్రయాణాలు ఫలిస్తాయి

# వారఫలం

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి అనవసరమైన వ్యయం జరుగుతుంది

**ధనుస్సు** — మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి రాజకీయ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది వారం ఆఖరులో మీరు శ్రమపడినా, ఫలితం దక్కదు స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది దైవకార్యాలు నెరవేరతాయి

**మకరం** — నూతన వ్యవహారాలు బాగుంటాయి వ్యాపారంలో ఆదయం పెరుగుతుంది పోటీవారితో వాద ప్రతివాదాలు తగవు అనవసరమైన సందేహాలు కలుగుతాయి ముందుముందు ఉపయోగించగల పరిచయాలు ఏర్పడతాయి

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

**కుంభం** — స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి వారం ఆఖరులో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది బంధుమిత్రులను కల్సుకొంటారు

**మీనం** — వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి జ్ఞాన సాంగత్యం లభిస్తుంది ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు ప్రయాణాలు వాయిదా పడతాయి వారం ఆఖరులో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది సంతోషకరమైన సమాచారం అందుతుంది ●

---

న్నాడు ఏదో వంకతో రిహార్సల్స్ దగ్గరకి వాణ్ని రానియ్యకుండా తప్పించేస్తున్నాంకదూ —పాపం, రోజూ టాంక్‌బండ్ మీద రాత్రి చాలాసేపటివరకూ కూర్చుంటున్నాట్ట నాటకం గురించి మధుర స్వప్నాలుకంటూ'' అన్నాడు అప్పారావు గారపళ్ళు బయటకు పెట్టి నవ్వుతూ

ఈలోగా యింకో కమ్మర్షియల్ నాటకం అయిడియాలో కూడా వుంచమని చెప్పాను. పాపం — ఆ ఆలోచనల్లో కూడా వుండుంటాడు వారం రోజుల్నుంచి మన దరిదాపులకి రాలేదు'' అన్నాను నవ్వుతూనే రిప్లై యిస్తూ

'దభేలు'మని తలుపులు తెరుచుకుని, ఒక వ్యక్తి మామధ్య బోర్లాపడ్డాడు

జుట్టు పట్టుకుని ముఖం పైకెత్తి చూశాను

రాధాగాడు

"కొంపమునిగి పోయిందర్రోయ్'' అన్నాడు.

ఎనిమిది నెల్లక్రితం సంఘటన గుర్తొచ్చింది ఈసారి ఆటగెలిచే అవకాశం చాలా వున్నా విధిలేక ముక్కలు మూసేశాను

'నీబొంద నీకు ప్రతిదీ కొంపమునిగినట్టే కనిపిస్తుంది ఏమిటో సరిగ్గా చెప్పేడు'' అంటూ కసిరాను

"లేదుగురూజీ! ఇక మనం పెండ్రాళే ఆత్మహత్యలు చేసేసుకోవడం మంచిది మనం తప్పుకున్న గోతులు మనకోసం సిద్ధంగా వున్నాయి ఈసిగరెట్టు ముక్కలకీ, ఆపేకముక్కలకీ, యీరూముకీ, హేమ్మాలిని

## జెలసీ

కేలండరుకీ 'గుడ్‌బై' చెప్పేసి, కట్టుకట్టుకుని బయల్దేరండి'' — ముఖం కందగడ్డలా చేసేసుకుని, గుడ్లనీళ్ళు కుక్కుకుంటూ రుద్ధస్వరంతో అన్నాడు రాధాగాడు

అందరికీ మతులుపోయాయి

వాడిచుట్టూచేరి, బలవంతంమీద వాణ్ని మంచంమీద కుదేశాం.

వాడు రుమ్మాలుతో కళ్ళు తుడుచుకుంటూ, చీదేశాడు.

"సంగతేమిటో చెప్పిచావరా—దిక్కుమాలిన పీనుగ'' అన్నాను.

"మురారిగాడు '' ఆగి, అందరివైపూ చూశాడు

అందరూ వాణ్ని మింగేసేలా చూస్తున్నారు సస్పెన్సు భరించలేక చచ్చిపోతున్నారు

"మురారిగాడు మనకోసం రాసిన నాటకాన్ని మనకి యిచ్చే ముందరే ఓ కాపీ 'కాంతి' పత్రిక 'దీపావళి నాటకాల పోటీ'కి పంపించాట్ట, వెయ్యినూట పదహార్లు ఫస్టు ప్రైజు గెలిచేసుక్కూర్చున్నాట్టరా నాయనోయ్''

"ఆ(((((( '' అన్నారంతా ఏకకంఠంతో

"వచ్చేనెల్లో ప్రఖ్యాత సినీనటులచేత ఆనాటక ప్రదర్శన 'వరదబాధితుల సహాయనిధి' కోసం రాష్ట్రంలోని పెద్ద పట్టణాలన్నింటిలోనూ జరగబోతోందట''

"ఆ(((((( ''అన్నారంతా మళ్లీ

"ఆ పత్రికవాళ్లే యీ ఏర్పాటు చేసి, పర్మిషన్‌కోసం వీడికి రాసార్ట అన్నిటికన్న ముఖ్యమైనది, ఐలిఘోరమైనదీ, నా యీ పాపిష్టికళ్లతో కళ్ళారా చూసినదీ '' లని, యిక మాటలురాక ఆగాడు రాధాగాడు

అప్పటికే సత్తువంతా కోల్పోయిన మిత్రులంతా వాడికేసి రాక్షసుల్లా చూస్తున్నారు చెప్పినా, చెప్పకపోయినా వాణ్ని చంపేసేలా వున్నారు చెప్పే చచ్చిపోవాలని నిశ్చయించుకున్నాడు వాడు

"ఇందాక మీ దగ్గరకని బయల్దేరాను వాడి యింటి ముందు ఒక పొడుగాటి కారుండడం చూసి, ఏమిటో విశేషం కనుక్కుందామని వెళ్లాను అక్కడ అయిదు మణుగుల పూలమాలలో మురారిగాడు వాడెదురుగా గ్లాసొక్కపంచె, లాల్చీలో ఖరీదైన మనిషి, యింకా ఒకరిద్దరు ఖములు ఆ దండను మొయ్యలేక మోస్తూ, వాళ్ళని తప్పించుకుని నాదగ్గరకొచ్చాడు వాడు వచ్చి, ప్రైజుసంగతీ, సినిమా కళాకారుల ప్రదర్శన సంగతీ చెప్పాడు చెప్పి, నన్ను చెయ్యి పట్టుకుని ఆ ఖరీదైన మనుషుల దగ్గరకు తీసుకెళ్లి, "నిజంగా యిటువంటి మిత్రులు నన్ను ప్రోత్సహించి, నా రచనలోని ప్రతి మాటనీ సహృదయంతో విమర్శించి, నాచేత యీ కళాఖండ సృష్టికి తోడ్పడి వుండకపోతే-యీనాడు మీవంటి పెద్దలు నాలాంటి అనామకుడి దగ్గరికి సినిమా కథకోసం వచ్చేవాళ్ళు కాదు'' అన్నాడు ఆ తర్వాత మాటలు నాకు వినిపించలేదు ఎప్పుడు బయటకొచ్చానో తెలియదు వాడే నన్ను తరుముకొచ్చి, "ఇప్పుడే మద్రాసు బయిల్దేరి వెళ్తున్నాను

(42వ పేజీ చూడండి)

గురూ ఆయనో. మనవాళ్ళందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు చెప్పి ఈ నాటకాన్నే సినిమాగా తీస్తున్నారు. సినిమా డైలాగులుకూడా నేనే రాయాలిట. 'వెంటనే మొదలెట్టాలి సినిమా. మీరు ఒప్పుకుని తీరాలి' అంటున్నారు ప్రొడ్యూసరుగారు. బహుశా వచ్చేనెలంతా సినిమా కళాకారుల కార్యక్రమంలో గడిచిపోతుంది. వీలు చూసుకుని వచ్చి, మీ అందరికీ కృతజ్ఞతలు మళ్ళీ స్వయంగా చెప్పుకుంటా "అన్నాడు" అంటూ బాధగా ముగించాడు రాధాగాడు.

## జెలసీ

(16వ పేజీ తరువాయి)

చెవ్వులుడిగిన శ్రోతలు అయోమయంగా ఒకరి ముఖాలొకరు చూసుకుని, దుఃఖ భారంతో నావైపు తిరిగారు.

గోడకి జార్లబడి, తల వెనక్కివాల్చి, తదేకంగా పైకి చూస్తూ, చలనంలేకుండా కూర్చుని వున్నాన్నేను.

ఏదో కీడు శంకించిన నా ప్రియశిష్యుడు సింగు నాచేతిమీద చెయ్యేసి, కదిపాడు.

"ఏంటి గురూ! మరీ యింత యిదై పోతే ఎలా? బాధపడకండి" అన్నాడు.

ఒక వేడి నిట్టూర్పు విడిచి, అందర్నీ ఒకసారి చూసి, "ఓ మాంచి కథకి ఆలోచన వచ్చింది" అన్నాను.

ఆశ్చర్యపోయారందరూ.

"కథా......?!"

"నువ్వు కథ రాయటమా...?!"

"ఈ సమయంలో కథకి ఆలోచనా...?!"

"ఏం కథ...?!" — ఈ మాటలకి జవాబుగా "జెలసీ" అన్నాను ముక్తసరిగా.

